ఎమర్జన్సీ థియేటరు. యమపాశానికీ, వైద్య విజ్ఞానానికి యుద్ధం—సంకుల సమరం—యమ రాజొక్కడు, పాశాలెన్నో! డాక్టర్లెందరో, ఆయుధాలు రెండే—ఆత్మ విశ్వాసం, కార్యదీక్ష. శత్రువు బలవంతుడు. చీకటి పడింది. ధర్మయుద్ధం చెయ్యాలనిపించకపోయినా, దున్నపోతు మొరాయించింది కామోసు, విశ్రాంతికోసం వెనుదిరి గాడు.

'అమ్మయ్య!' అనుకున్నారు ఇద్దరు స్పెషలిస్టులు, పలుగురు అసిస్టెంట్లు, ఎనిమిది మంది హౌస్‌సర్జన్లు, మరో పాతిక మంది అటెండర్లు.

ధర్మరాజైనా, యమధర్మరాజైనా శత్రువు శత్రువే. దొంగ దెబ్బ కొట్టడానికి మనసొప్పక పోయినా అలా కొట్టగలిగడం యుద్ధ ధర్మమని, అలా గీతలో చెప్పాడని సరిపెట్టుకోవచ్చు. అందుకే అప్రమత్తతతో ఉన్నాను.

బెడ్ నం: 2 :—రత్తయ్య, 40 సం!! వ్యవసాయ కూలీ. నాలుగు గంటల క్రితందాకా ప్రాణం పోతుందనుకున్నాం. ఇప్పుడు ఫరవాలేదు కోలుకోవచ్చు.

బెడ్ నం. 4— రాజారావు, 22 సం!! యూనివర్సిటీ విద్యార్థి. ఒళ్ళంతా కాలిపోయింది. పరిస్థితి ప్రమాదకరంగా ఉంది—చెయ్యగలిగిందంతా చేశాం. ఏయసుకోనే ఉన్నందున కోలుకునే అవకాశం ఉంది ఏది ఏమయినా మరో 48 గం. తర్వాత కాని ఏమీ చెప్పలేం.

## 'మైత్రేయి'

ఇద్దరూ మార్ఫిన్ మత్తులో నిద్రపోతున్నారు. రెండూ 'మెడికో లీగల్' కేసులే. సి. యం. ఓ.గా సాక్ష్యం చెప్పడం తప్పదు కనక విషయ సేకరణ ప్రారంభించాను.

* * *

నీకు రెండావులుంటే, అందులో ఒకదాన్ని ప్రక్కింటి పుల్లమ్మకు దానం చేసి, రెండోదాని పాలు పితికి, పారబోసి, నీ పిల్లలకోసం డెన్మార్కు నుంచి పాలడబ్బాలు దిగుమతి చేసుకోవడం — 'డెమొక్రసీ'

ఏకాసురానికి వన్నాలు వేసి, వారి కోరికలకు కన్ను తొడిగి, ప్రజలను ప్రక్కదారికి వెళ్ళి చడమే "ప్రజాపాలన."

రావణ క్రీడల కోసం రాక్షసులు చేసే ప్రళయ భీంయ, భయంకర, భీకర తాండవ నృత్యం— 'రాజకీయం.'

డెమొక్రసీకి ఢంకా, ప్రజాపాలకులకు వంకా, రాజకీయానికి రసగుల్లా—"ఎన్నికలు" ప్రజల ఆశలకు ఎండమావి అర్థం, ఆశయాలకు చేమంతులు— "ఎన్నికలు."

ఎన్నికలు—ఎన్నికలు?!— ఎన్నో కలలు—తీరని కలలు—తీరు కోవాల్సిన కష్ట —తీరు కోలేని కలలు—ఎన్నికలు.

* * *

ఆ దాయితీ ప్రెసిడెంటు పూర్ణయ్యగారి కీసారి పోటీ ఏనాడి ఏసోబు అనే వాస్తు, పైజాము వాటర్సు లో చైనావాడి జలాంతర్గామి తేలిందన్నంత కలకలం రేపిం దావార్త. పూర్ణయ్యగారంటే— తరతరాలుగా వంశపారంపర్యంగా వస్తున్న రాజ్యాధికారాన్ని ఒడిసి పట్టుకొచ్చున్న సిట్టింగు ప్రెసిడెంటు. ఏకఛత్రం లేని మహారాజు. స్వలపాంగ మంచివాడే. అశోకుడిలా, బావులు త్రవ్వించాడు, రోడ్లు వేయించాడు, కొడుకుని అసెంబ్లీకి పంపించాడు. కాకపోతే ఈయన అయిదు సంవత్సరాల కోపారు క్షేత్రయాత్ర జరుపుతుంటాడు.. కాని, ఈసారి మాలపల్లి నుంచి ఏసోబు ప్రెసిడెంటుగిరికీ పోటీ చెయ్యడంతో కళింగయుద్ధం చెయ్యక తప్పేలా లేదని తోచింది. అందుకే ఏసోబుకు ఎదురుగా పరంధామయ్యగారిని నిలబెట్టాడు.

పరంధామయ్య గారంటే అచ్చంగా పరంధాముడే. సంఘ సంస్కరణలూ, విప్లవశంఖాలూ వర్ణ వ్యవస్థ ఘర్షణలూ, శ్రీరంగం వచనాలూ తెలియక పోయినా—ఫాసిస్టిక్ పంజాలూ, డెమొక్రటిక్ కారెక్టరూ, కమ్యూనిస్టిక్ కాష్టర్సూ, సోషలిజవా




సూక్తులూ వగైరాలు రాకపోయినా—సమసమాజపు గోత్రం గురించి, నవనిర్మాణపు టాత్రం గురించి కాన్సెప్ట్సులు లేకపోయినా— ాబిలో కూరుకుపోయే వాళ్ళని చూస్తూ నిమ్మకు నీరెత్తినట్లు కూర్చోవటం మటుకు తెలియదు. వూర్లోకి పంట కాలువ రావటానికీ, మాలపల్లికి ఆదేదో స్కీము క్రింద గృహ వసతి కలగటానికీ, వారికి బంజర్లు కేటాయింపబడటానికీ పూర్ణయ్యగారు ప్రెసిడెంటు అవటానికీ, ఆయన జమా ఖర్చులు తేల్చటానికీ, ఆయన కూతురి పెళ్ళవటానికీ, ఏసోబు చిన్న కొడుకు ఎమ్.బి.బి.ఎస్‌లో చేరటానికీ, పెద్ద కూతురు నెల తపటానికీ, రత్తయ్య కొడుకు ఇంజనీరు అవటానికీ, రత్తయ్య భార్య వారానికోసారి రంజుగా తయారై బస్తీ కెళ్ళి సినిమా చూసి రావటానికీ ఆయనే కారణం అని ఏ రేడియోలోనూ చెప్పకపోయినా, అందరికీ తెలిసిన సత్యాలు. అసలా వూర్లో కుల వ్యవస్థ తనతవ ఇనుప గోడలు గెంతి, ఇరుకువాడలు దాటి సమ్మైక్యంగా పయనించే విషయం అంటూ ఉంటే, అది ఆయన్ని ప్రేమించడంలోనే అనే విషయం దుర దేస్తే గోక్కోవడం అంత నిజం.

ఆ విషయం తెలుసు కాబట్టే పరంధామయ్య


దీని తెలుపుచేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి:

# సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే తెలుపు




ప్రతిసారీ క్రమం తప్పకుండా సూపర్ రిన్ వాడి మీ బట్టలు మరింత తెల్లగా ఎలా అవుతాయో చూడండి. మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే ఎంతో తెల్లగా ఉతుకుతుంది సూపర్ రిన్. ఎందుకంటే, సూపర్ రిన్‌లో ఉంది ఉత్తమమైన తెలుపుచేసే శక్తి. దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి.




## మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే మరింత తెలుపు చేసే శక్తి

హిందూస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పాదన.

లింటాస్—RIN. 34-203 TL (RR)

గారు పూర్ణయ్యగారి మనిషిగా గోదాలోకి దింప బడ్డారు. 'తలకున్న అందం లోపల ఉన్న బుద్ధిది కాని పైనున్న పాగాది కాదు'—అని ఆలిండియా ఇంటర్ కాలేజియేట్ డిబేటు కాంపిటీషన్సులో చెప్పటం గాక, దీన్ని ఒప్పుకోని వ్యక్తిత్వం పూర్ణయ్య గారిది. అందుకే, తన బుద్ధికి పరంధామయ్యగారి పాగా తొడిగి ఎన్నికల్లో ఏసోబుని అవలీలగా గెలి చేద్దాం అనుకున్నారు. అందుకే పరంధామయ్యగారిని ప్లాట్‌ఫారమ్ మీద లైట్లలోనూ, తన డబ్బును ప్లాట్‌ఫారం ప్రక్క చీకట్లోనూ తిప్పి ఏసోబున సవాలు చేశారు.

అయినా మాలపల్లి ప్రజానీకం తెలుగు సినిమాలు చూసి తెలివి మీరిపోయి పరంధా మయ్యగారిని ప్రేమించి, పూర్ణయ్యగారి డబ్బును అనుభవించి, ఏసోబు మెళ్లో తాళి కడతారని ఆయన కలలో కూడా ఊహించకపోయినా ఫలితాలు దిమ్మెర పోయేటంత దెబ్బ కొట్టడంతో నమ్మక తప్పలేదు.

వ్యసనాల్లోకల్లా గొప్పది 'వ్యభిచారం'. వ్యామో హాల్లోకెల్ల గొప్పది 'పదవి.' అసలు మనిషికి మనస్సు 'పడవ' అయితే, వ్యసనం 'చుక్కాని,' వ్యామోహం తెడ్డు'. అసలు మనిషికీ వాటికీ అవినాభావ సంబంధం. బ్రహ్మ మనిషిని సృష్టించి, వాడి మెదడుకు భయపడి, వ్యసనాల్ని, వ్యామోహాల్ని కూడా సృష్టించి, అవిలేకపోతే రైఫుల్లో ధిల్సు ఉండవురోయ్! అని మధ్యపెట్టి మెదడులో చెరో ప్రక్క గ్రాఫ్టింగ్ చేసి, మరీ మనిషిని భూలోకానికి పంపించే శాడు. అందువల్ల మనుష్యులందరూ వ్యసనపరులూ, వ్యామోహపరులూ అయి కూర్చున్నారు. కాకపోతే, ఎందరో వాటికోసం ఒళ్ళూ, ఇళ్ళూ గుల్ల చేసు కుంటారు. కొందరు మాత్రం పరాయి ఒళ్ళూ ఇళ్ళూ గుల్ల చేస్తుంటారు. వెనక తరగతిలో సదా పరిల్లాలనుకునే పూర్ణయ్యగారికి 'ఫార్మర్' తరగతికి 'తలమానికంగా' రికార్డులలో నిలబడే అవకాశం రావటంతో, సహజంగానే కడుపు మండింది. ఆ మంటలు ఆయనను ఏం చెయ్యకుండా బడబాగ్నిలా, కార్చిచ్చులా రేగి మాలపల్లికి చిచ్చు పెట్టిందంటే, అది ఆ మంటల తప్పే గాని, ఆయనది కాదు గదా!

కాని మాలపల్లి ప్రజానీకం తెలుగు సినిమాలు అతిగా చూసేస్తుండడంతో, ఆ నిప్పునార్పడానికి నీళ్ళతో కాకుండా, కర్రలు, కత్తులతో వచ్చారు. —కాని కర్రలూ, కత్తులూ నిప్పుకు ఒక లెక్కా, జమా! పైగా నిప్పుకు మాత్రం కర్రలు లేవా!? ఫలితంగా రక్తయ్యా, మరి కొందరు తలలు పగిలి క్యాజువాలిటీ' చేరారు.

■ ■ ■

క్షీరసాగర మథనంలో హాలాహలం ఆవిర్భవిం చింది. ఆ హాలాహలాన్ని శివుడు తన కంఠంలో దాచి నీలకంఠుడిగా మిగిలిపోయాడు. పిదప పాలకడలి నుంచి వేదవేదాంగాలు, సప్తస్వరాలూ, మాణిక్య వీణ, కామధేనువు, కల్పవృక్షం మున్నగునవి ఆవిర్భ వించాయి. మాణిక్యవీణ చదువుల తల్లిచేత నంద గిల్లింది. అప్పుడా తల్లి సప్తస్వరాలు పలికిస్తే, ఆ స్వరలహరి అప్సరసలకన్నా మిన్నగా, తొలకరి జల్లై పర్శిస్తే ఆ సంగీత విభావరికి ఆది దేవుడానంద పారవశ్యంతో అనంగు భార్యను అక్కున చేర్చుకుని ముద్దాడాడు. భర్తను మెప్పించానన్న ఆనందం అర్ణవమై ఆమె స్త్రీత్వం మేల్కొని సిగ్గుని మొగ్గ — ఆవేశంతో ఉక్కిరిబిక్కిరవగా కన్నులు అనంద భాష్పాలు కురిపించాయి. ఆ కన్నీటి బిందు వులు ఆ తల్లి చెంపల కెంపు మీదుగా ఇంద్ర ధనుస్సులా మెరుస్తూ జారి ఆమె స్తనద్వయాన్ని తాకి విద్యుదాఘాతాలు కలిగిస్తే ఆమె ఆ బిందు సముదాయాన్ని కొనగోటితో మీటింది. అప్పుడా బిందువు కొన్ని వందల, వేల, కోట్ల అణువులుగా చింది భూలోకంలో పడ్డాయి. అవే మన విద్యా పీఠాలుగా, సాంస్కృతిక నిలయాలుగా, కళా కేంద్రాలుగా విలసిల్లాయి. అక్కడే ఎన్నో గొంగ ళీలు సీతాకోకచిలుకలుగా మారాయి. అక్కడే ఎన్నో తుమ్మెదలు మకరందాన్ని ఆస్వాదించడం తెలుసు కున్నాయి. అక్కడే మరెన్నో పుష్పలావికలు మక రందా స్పందించడం నేర్చుకొన్నాయి. ఆ ప్రదేశాలు విశ్వపు విద్యలకు నిలయాలుగా, సరస్వతీ దేవి ఆలయాలుగా, మానవుడి మనోవికాసానికి కేంద్రాలుగా భాసిల్లాయి.

అక్కడ రాజా—పేద, బీదా, గొప్ప తార తమ్యాలు లేవు. కులమతాల ప్రసక్తి లేదు. బ్రాహ్మడు లేడు. పంచముడు లేడు. ప్రథముడు లేడు—అంతా విద్యార్థులే. అంతా నియమ నిష్ఠలతో నిర్మల హృదయాలతో వినమ్ర మనస్కులై—

గురుర్బ్రహ్మా గురుర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః
గురు స్సాక్షాత్పర బ్రహ్మ తస్మై శ్రీగురువేనమః॥

అంటూ కలిసి కట్టుగా జీవించేవారు. అక్కడి నియమాలని నాచరించిన వాడే నిజమైన బ్రాహ్మడు. నిష్ఠాగరిష్ఠి కానిచో బ్రాహ్మడూ పంచముడే.

కానీ కాలం మారింది. కలియుగం ప్రవేశిం చింది. కత్తి పట్టుకుని కుంటి గుర్రమెక్కి కలికాలపు పాపుల్ని తోలలేక, వారి 'ఇంపాలా'' లతో వేగలేక కంగారుగా కల్క్యవతారాన్ని మాని గుర్రాన్ని ఏ గుంట వెధవలకో వేలం వేసి 'కల్కి' అందరికీ కలిగానే మిగిలిపోయాడు. లోకం అంతా కలుషితం. విషవాయువులు విద్యాలయాలలోకి చొరబడ్డాయి. రాజకీయాలు ప్రవేశించాయి. రాక్షసులు చేసే ప్రళయ, విలయ భయంకర, భీకర నృత్యాలకు అంతు లేకుండా పోయింది. గురువు గురివింద గింజగా మిగిలి పోయాడు. గురువులు గురుత్వం పోగొట్టుకున్నారు.

కులం బ్రహ్మ కులం విష్ణు కులమే మహేశ్వరః
కులం సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీకులమేనమః!!

గా రూపొందింది.

* * *

ఆ విశ్వవిద్యాలయపు విద్యార్థుల్లో ఒక ఎబ్బై శాతం పైగా జనాల్ని రెండు రకాలుగా విభజింప వచ్చు. టెరికాట్ ప్యాంటులో, టెరీకాట్ షర్టు ఇన్‌షర్టు చేసి బెత్తెడు బెల్టులో, నిండు జుట్టుతో, ఆల్కాహాలుతో నిండిన కడుపుతో, సిగరెట్టు పొగలతో 'కవ్ సెప్టెంబరు' గురించి 'హట్‌డాగ్' గురించి మాట్లాడుకుంటూ 'కలర్' కోసం కంగారుగా డిపార్టుమెంట్ల చుట్టూ తిరిగే రకం ఒకటి. అదే టెరికాట్ గుడ్డల్లో చేతిలో ఫైలుతో పై వాళ్ళలా


దీర్ఘ వ్యాధులకు ఉత్తమసిద్ధవైద్యం!



నరముల బలహీనత
ధాతుపుష్టి యవ్వనశక్తి
హెర్నియా చర్మవ్యాధులకు
పోస్టు ద్వారా కూడా కలదు
వరిబీజం (బుడ్డ)
మూత్రవ్యాధులకు
ఆపరేషన్ లేకుండా-రండి

డా॥ దేవర, ఫోన్: 551, మార్కెట్ సెంటర్, తెనాలి.

బ్రాంచి: 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు—17



ఉచితం! ఉచితం !!

# తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పనిచేస్తుందో చూడండి. రోగ వివరాలు వ్రాసి ఉచితంగా ఒక ప్యాకెట్ మందు పొందండి.

**LALIT AYURVEDIC PHARMACY (AW)**
P.O KATRI SARAI (GAYA)



## చర్మాన్ని తెల్లబరిచే ప్రత్యేక మైనది

చర్మ వైద్యులు మరియు సౌందర్య సలహాదారులచే ఆమోదించబడింది

అందంగా, తెల్లగా, కోమలంగా ఉండాలని మీరు కలలుకనే ముఖ వర్చస్సు పొందండి. ఫ్లోరోజోన్ లోని తెల్లపరిచే నిగూఢ రహస్యం పైపై మెరుపు కలిగిస్తాయి శుభ్రపరుస్తుంది. చర్మపోషకం మరియు టానిక్, ఫ్లోరోజోన్ మొటిమలకి, ముడుతలు, మచ్చలను సాఫీచేసి జారిపోయిన చర్మాన్ని కీవ్యరూపం కలిపిస్తుంది.



## ఫ్లోరోజోన్

కాన్సంట్రేటెడ్ క్రీమ్ & లోషన్

హైజనిక్ రిసెర్చి ఇనిస్టిట్యూట్
పోస్ట్ బాక్స్ 1192, బొంబాయి 400 001

ప్రముఖ కెమిస్టులు & దుకాణాలలో లభిస్తుంది

National-259-Tel

తరగ నికి జేబులోప్పక చదివే ధ్యేయంగా పెట్టు కుని చదివి చవటలుగా మిగలాలని ఆకాంక్షతో లైబ్రరీల చుట్టూ, డిపార్టుమెంట్ల చుట్టూ తిరిగే రకం మరొకటి. అసలీ రెండు రకాల 'యాటి ట్యూడ్స్' కీ సొంత డబ్బా, పరాయి డబ్బా అనే భావనే కారణం. డబ్బే గనుక తన స్థానాలు మారితే ఈ రెండు తెగల విద్యార్థులూ తమతమ పోష్షన్లు మార్చేసుకోగలరనటంలో ఆశ్చర్యం లేదు.

'రత్నం' రిజర్వుడు వర్గంవారి కేండిడేటుగా, 'రాజారావు' అన్ రిజర్వుడ్ వర్గం వారి కేండిడేటుగా వారివారి అభిజాత్యాలకు ప్రతీకలుగా పందెపు కోళ్ళలా ఆ ఏడు ఎన్నికలలో వదిలివేయబడ్డారు—అంతటా ఎన్నికల సంరంభం. కాంటీనులో, కారిడార్లలో, గార్డెన్లలో, గదుల్లో ఎక్కడ పడితే అక్కడ సహా వేశాలు, కుట్రలు, కుతంత్రాలు ఎత్తుకు పై ఎత్తులూ డబ్బు జీవనదిలా ప్రవహిస్తోంది. అక్కడ ఖర్చవు తున్న డబ్బును చూసిన ఏ విదేశీ విలేఖరీ భారత దేశం పేదది అని ప్రయుడానికి చెప్పినా ఒప్పుకోడు. గోడలన్నీ ఖరాబు. ఒక్కొక్కరూ పలురకాల 'పాంప్లేట్లు' అచ్చొత్తించారు. గంటకోరకం విడుదలవు తున్నాయి. జనాల్లో నిర్మలత్వం నశించింది. ప్రశాం





అపూర్వమైనది లిరిల్. పచ్చని తరంగరేఖలు. నిమ్మకాయల్లోని తాజాదనపు ఉత్సాహంతో. చురుకైన, పులకరింపజేసే లిరిల్ మిమ్మల్ని నవనారిగా రూపొందిస్తుంది.

లిరిల్
తాజాదనపు సబ్బు నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

అల్పం మారిపోయింది. అంతా కొత్తదనం. ఎవడూ ఎవణ్ణీ నమ్మడు. ప్రతివాడూ అనుమానంగా చూస్తున్నాడు. ప్రతివాడూ ప్రక్కవాడి లొసుగులు, పుట్టు పూర్వోత్తరాలు వెలికి తీయటమే. 'పంది' కీ, 'పంది' కీ పట్టువుతి ఏది బేధాలు కూడా చెప్పలేని ప్రతి కొత్తవాడు మనవాడు, పరాయివాడు అని డిఫరెన్సియేషన్ చేసేస్తున్నారు. అమ్మాయిల గుంపులు. అబ్బాయిల గుంపులు—అబ్బాయిల గుసగుసలు—అమ్మాయిల గుసగుసలు, అమ్మాయిల అబ్బాయిల గుసగుసలు—గుసగుసలు చేసేవారు, గుసగుసలు నేరవేసేవారు, గుసగుసలు తెరవేయించే వారు—యూనివర్సిటీ అంతా 'కోలాహలం' గా ఉంది.

ప్రభుత్వం వారు 'ముందు బడ్డారనుకున్న వాళ్ళని, 'వెనుక బడ్డారనుకున్నవాళ్ళని' పరిసమానంగా ట్రీట్ చేస్తున్నారనడానికి నిదర్శనంగా కళాశాలల్లో వారికి సరికీ సీట్లు సమానంగా కేటాయించారు. చూస్తే కాలంతోపాటు, మారుతున్న స్త్రీ జనావళి ఈ రెండు తరగతుల్లోనూ 'సంతృప్తికరం' గా పైకి రావటంతో ఆ ఎన్నికల్లో గెలుపు అమ్మాయిల ఒడిలో, ఆప్యాయమైన రాగాల్లో అందించబడిపోయింది. అందుకే ఏ 'పాప' ఏ కులమో తెలుసుకోవడానికి చారులు సమూహాలకు పంపబడ్డారు. లిస్టులు తయారు చేయబడ్డాయి. స్త్రీకి ఎక్కడలేని గౌరవం వచ్చేసింది. అమ్మాయిలు అక్కలూ, చెల్లెళ్ళూ కూడా అని కొత్తగా అబ్బాయిలకు తెలిసిపోయింది. అమ్మాయిల ఓట్లకి ఆరాటాలు ఎక్కువయ్యాయి. అమ్మాయిలిచ్చే విశాల హృదయపు ఆహ్వానాలు, సంకాయ బాగా కబుర్లు, కాంతి సందేశాలు, అబ్బాయిలు ఎచ్చినట్లు ఏడుస్తున్నా, నవ్వు మొహాలతో వింటున్నారు. నిజంగా ఆడతనం మగజనాన్ని తోలుబొమ్మలాడించేస్తూందా అని అన్నంతగా అబ్బాయిలు ఆటించెయ్యగలుగుతున్నారు.

[illegible] రోజులా ఏడుపు వచ్చిపోయింది. వచ్చి పోకుండా మిగిలి ఉన్న వాళ్ళలో చంపివేయబడింది అంతే గందరగోళం. ఓసవాపుల స్థానే కొరకొర చూపులు చోటు చేసుకున్నాయి. వ్యంగ్యబాణాలు, వ్యర్థప్రసంగాలు ఉద్రిక్త క్షణాలు, తెచ్చిపెట్టుకున్న శాంతి, తెచ్చుకోలేకపోతున్న ప్రశాంతి—అక్కడంతా—శాంతి—స్మృతివనం. ప్రశాంతి—అలభ్యం, మనశ్శాంతి—ఎండమావి, క్రాంతి—భ్రాంతి

ఏది ఏమయినా రోజులు సరుగెడుతూనే ఉంటాయి. రోజులతోపాటు మనుష్యులూ. పరుగు పెట్టినా, పెట్టకపోయినా జరగవలసినవి జరగక మానవు. అమ్మాయిలు సహజంగా చక్కగా చదువుకొని అబ్బాయిలవైపు ఆకర్షితులవుతారు. పైగా నాని గుండీ పక్కని 'రిసెప్షను' వస్తే, స్నేహితులూ అవుతారు. అందువల్ల సొంత డబ్బుకోసమైనా చక్కగా చదివే రాజారావు వర్గాన్ని గెలిపించారు.

ఎన్నికలయ్యాక గెలిచినవాడు గోల చెయ్యడానికి ఓడినవాడు ఏడుపు నాపుకోవడానికి ఆగడం ఆధునిక మోడరన్ సమాజంలో ఒక భాగం. కానీ రెండోవాడి కడుపులో బద్ధ అల్పహారం, నిస్పృహ... అపాయకరమైనది. ఈ మంటలన్నీ అప్పచ్చేమో కాని ఆ అల్పాలు

## పొరపాటు

మనిషి తన పొరపాట్లను ఒప్పుకోకపోవడం లేదంటే, తనలో ఇంకా కల్మషం ఉన్నట్టే. మేల్కొన్న వాడు గదా కలను గురించి చెప్పేది.

—సెనెకా

---

మంటలార్పటం కష్టం. రాగాపోగా యూనివర్సిటీ అంతా మంటలు రేగాయి. ఆ మంటల్లో గెలిచినవాళ్ళ స్కూటర్లు మోటారు సైకిళ్ళే కాకుండా భయ విహ్వలిత నేత్రాలుగా పరుగులిడుతున్న కొందరు విద్యార్థులు కూడా ఆహుతయ్యారు. ఫలితంగా రాజారావే కాకుండా మరికొందరు అభాగ్యులు కూడా క్యాజువాలిటీ చేరారు.

* * *

నా తల తిరుగుతూంది. బుర్ర బద్దలైపోతుందేమో. గుండె డయాఫ్రమ్మును చీల్చుకుని ఉదరంలోకి చొచ్చుకు పోతున్నట్లుగా ఉంది. గుడ్లు బెలూన్లలాగా ఉబ్బుమనేటట్టున్నాయి.

సీన్ నం2: మంటలు—మంటలు—కాలరుద్రుడి ఫాలనేత్ర జ్వాలలు న్యాయానికి నిప్పు. ధర్మానికి పాడె. ఇళ్ళూ, వాడలూ, పశువులూ, పెళ్ళాలూ—పెనుబొబ్బలు, కర్రలు గొడ్డళ్ళు—బూతులు, యుద్ధం, ఒపీటపీ రుణంరణం—హాహాకారాలు, పగిలినతలలు, తెగిన చేతులు, చచ్చిన శవాలు, చావబోయే జీవాలు.

మరుభూమిలో మరకతం
మానవతకు మరో గతం

సీన్ నం—4: మంటలు, మంటలు—ఎర్రటి మంటలు, నల్లటి పొగలు—స్కూటర్లు, మోటారు సైకిళ్ళు, గుడ్డలు, దొరికిన జీవాలు—చైన్లు, కత్తులు, కర్రలు, రాళ్ళు, రప్పలు—యుద్ధం—పోలీసులు, తూటాలు, చెల్లాచెదురు—ప్రశాంతత—

పరువంలో అర్ణవం
అందరాని అంబరం

—మరి ఈ విషవలయాలకు అంతెక్కడ? ఇది నిజంగా 'కులపు' భేటీనా లేక బలమున్నవాడు లేనివాడిపై చూపే 'మదపు' భేటీనా?

తమ బలమున్న చోట భూస్వాములు, అగ్రవర్ణాల వారు అభిజాత్యంతో అమాయకులపై అత్యాచారం. తమ బలమున్నచోట ప్రభుత్వం వారిచ్చే అవకాశాన్ని అలుసుగా తీసుకొని పైకి రావల్సిన వాళ్ళ దొమ్మీ!

తప్పు ఎక్కడుంది?

అజ్ఞానంతో, అభిజాత్యంతో, అభ్యుదయాన్ని అపహ్యాసించుకుంటూ ఏళ్ళు ముదిరి, కీళ్ళు కదలి కుళ్ళిన ఆలోచనలతో చైతన్యం నశించిన పెద్దల్లోనా?

విజ్ఞానాన్ని సంతరించుకొంటూ కాలానుగుణ పరిస్థితులకు అనుగుణ్యంగా అభ్యుదయాన్ని ఆకాంక్షిస్తూ ప్రగతి పథం వైపు పయనించాల్సిన యువతలోనా?

'ముసలి జనపు విష విద్యల కేళికి ప్రతిగా యువత కూడా మరో బీభత్సం సృష్టిస్తోందా? ఈ విషవలయానికి కేంద్రం కులమేనా? కులాన్ని ఆసరా చేసుకొన్న కుత్సిత బుద్ధులా?

ఆ అజ్ఞానుల విషవలయానికి ఈ విజ్ఞానుల విషవలయం జవాబా? ఇలా వలయాలపై వలయాలు, కుళ్ళుపై కుళ్ళు, పెంటపై పెంట పేరుకు పోవలసినదేనా?

కుల వ్యవస్థను క్రూరకటి వేళ్ళతో పెకలించి, నవ దీవరథ చక్రపు టిరుసుల్లో నలుగుతున్న పతిత జనాలికి, ప్లాస్టిక్ సర్జరీ చేసి, స్వాతంత్ర్యం, సమభావం, సౌభ్రాత్రం, సౌహార్ద్రం పునాదులయిన మరో ప్రపంచానికి చేయివేసే 'మానసిక విప్లవ జ్యోతి' ఈ కరుడు కట్టిన హృదయపు లోగిళ్ళలో అసలు వెలుగుతుందా!?

మరుభూమిలో మరకతం
మానవతకు మరోగతమేనా?
పరువంలో ఆర్ణవం
అందరాని అంబరమేనా?

ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎందరు నాయకులు మారినా, ఎన్ని సంతతులు మారినా మన జీవితాలు

2:1:: 4:2 ఏనా?

ఈ సిద్ధాంతానికి మార్పులు వచ్చి సమాన ధర్మాన్ని స్థాపించి, నవీన మార్గాన్ని చూపించే మరో ప్రపంచపు ప్రాంగణానికి తోడ్కొని పోయే ఆ జగన్నాథుని రథ చక్రాలు (అసలుంటే) నిజంగా మన మనస్సులలోనికి ఎప్పటికి వస్తాయి?

'నవత నాశించే యువతే

ఆలోచించి చెప్పు తల్లీ! సారీ! చెప్పకు చేవుంటే ఆచరణలో పెట్టు మళ్ళీ, భావి భారత పౌరులకైనా ప్రశాంతత నందించు కల్పవల్లీ! *

లక్షల మందికి పారాయణ గ్రంథం

# సుందర కాండ

ఉష శ్రీ తెలుగు వచనం *(6 రూపాయలు)*

దొరకు చోట్లు—

ముముక్షువు - ఏలూరు, సుధీత బుక్ సెంటరు - కాకినాడ,
వెంకటరమణ బుక్ హౌస్ - శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ.